హదీసు 26 الحديث

# మంచికై మార్గాలెన్నో

عَنْ أَبِي هُرَيْرَةَ (رضي الله عنه) قَالَ: قَالَ رَسُولُ اللَّهِ (صلى الله عليه وسلم) "كُلُّ سُلَامَى مِنْ النَّاسِ عَلَيْهِ صَدَقَةٌ، كُلَّ يَوْمٍ تَطْلُعُ فِيهِ الشَّمْسُ يَعْدِلُ بَيْنَ الِاثْنَيْنِ صَدَقَةٌ، وَتُعِينُ الرَّجُلَ فِي دَابَّتِهِ فَتَحْمِلُهُ عَلَيْهَا أَوْ تَرْفَعُ لَهُ عَلَيْهَا مَتَاعَهُ صَدَقَةٌ، وَالْكَلِمَةُ الطَّيِّبَةُ صَدَقَةٌ، وَكُلُّ خُطْوَةٍ تَمْشِيهَا إلَى الصَّلَاةِ صَدَقَةٌ، وَتُمِيطُ الْأَذَى عَنْ الطَّرِيقِ صَدَقَةٌ".

رَوَاهُ الْبُخَارِيُّ [رقم: ٢٥٦٠]، وَمُسْلِمٌ [رقم: ١٠٠٩].

## పదాల విశ్లేషణ

سُلَامَى 'సులామా' :
ఎముక, కీళ్ళు.

صَدَقَةٌ 'సదఖతున్' :
దానము, మంచి కార్యము.

تَعْدِلُ 'తఅ్‌దిలు' :
సరిచేయుచున్నాడు,
నిటారుగా చేయుచున్నాడు.

تُعِينُ 'తుయీను' :
మద్దతు, అందిస్తున్నాడి.

اَلْكَلِمَةُ الطَّيِّبَةُ
'అల్ కలిమతుత్ త్తయ్యిబతు' :
(మంచివాఖ్యము) దుఅ, జపము, స్తోత్రము, ముదలైనవి.

تُمِيطُ 'తుమీతు' :
తుడిచివేస్తున్నాడు, చెరిపివేస్తున్నాడు.

## అనువాదం

హజ్రత్ అబూ హురైరా (رضي الله عنه) కథనం: దైవ ప్రవక్త(ﷺ) ఇలా ప్రభోదించారు: "ప్రజల (దేహాల్లోని) ప్రతి కీలు తరపున సూర్యుడు ఉదయించే ప్రతిదినమూ తప్పనిసరిగా సదఖా (సత్కార్యం) చేయాలి. ఇద్దరు వ్యక్తుల మధ్య న్యాయమైన తీర్పుతో రాజీకుదర్చడం కూడా సదఖాయే (సత్కార్యమే) అవుతుంది. నీవు ఎవరినైనా వాహనం మీద కూర్చోబెట్టడం లేదా అతని సామాగ్రిని అతని వాహనంపై ఎక్కించటంలో సహాయపడటం కూడా సత్కార్యమే. నమాజు కోసం మస్జిద్‌కు వెళుతున్నప్పుడు నీవు వేసే ప్రతి అడుగూ సత్కార్యమే. దారి నుండి హాని కలిగించే వస్తువుని తొలగించటం కూడా సత్కార్యంగానే పరిగణించబడుతుంది".

---

పుస్తక సూచనలు

**సహీహ్ బుఖారీ-2560, సహీహ్ ముస్లిం-1009.**
తెలుగు రియాజుస్సాలిహీన్ - 1, పేజి 380, హ250.
(సహీహ్ బుఖారీ జిహాద్ ప్రకరణం , సహీహ్ ముస్లిం, జకాత్ ప్రకరణం)

## హదీసు ప్రయోజనాలు

1. మనిషి యొక్క ఎముకలు కీళ్ళు క్రమంలో పేర్చడం కూడ దాసుడి పై అల్లాహ్ అనుగ్రహాల్లోనివి. కనుక వాటి తరపున **'సదఖా'** చేయాలి.
2. అల్లాహ్ అనుగ్రహము పట్ల కేవలం నోటితో కృతజ్ఞత తెలపటం సరిపోదు, ఆచరణ (అమలు) కూడా వుండాలి. దీనికి ఆధారం: 'ఇద్దరు వ్యక్తుల మధ్య న్యాయమైన తీర్పుతో రాజీకుదర్చడం కూడా సదఖాయే (సత్కార్యమే) అవుతుంది.'
3. నఫిల్ నమాజులు ఎల్లప్పుడూ పాటిస్తూవుండాలి. దీనికి ఆధారం: ' ప్రతి దినమూ అందులో సూర్యుడు ఉదయిస్తాడు'.
4. 'మస్జిద్' వైపుకు నడుచుకుంటూ వెళ్ళే ప్రాముఖ్యత తెలుస్తుంది.
5. ప్రజల్లో దిద్దుబాటు కార్యక్రమం మరియు వారి మధ్య న్యాయంగా తీర్పు చెప్పటం యొక్క ప్రాముఖ్యత వ్యక్తమవుతుంది.
6. దారి నుండి ఇబ్బంది కలిగించే దానిని దూరము చేయుటకూడ సదఖాయే.
7. ఉన్నతమైన సంస్కారము, నైతికతల పట్ల ప్రోత్సాహించడం.
8. **'ఖైర్'** (మంచి చేయుట)కు చాలా మార్గాలు వున్నాయి.